## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:341 | సోమవారం, జూలై 14, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## కోట శ్రీనివాసరావు మృతి

# సినీ రంగానికి తీరని లోటు..



అమరావతి: ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు మృతికి ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. వైవిధ్యభరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ఆయన మరణం విచారకరమన్నారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు సినీ, నాటక రంగాలకు ఆయన చేసిన కళా సేవ, పోషించిన పాత్రలు చిరస్మరణీయమని తెలిపారు. విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఆయన పోషించిన ఎన్నో మధురమైన పాత్రలు తెలుగు ప్రేక్షకుల మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. ఆయన మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. 1999లో విజయవాడ నుంచి కోట శ్రీనివాసరావు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాసేవ చేశారని గుర్తుచేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మిగతాది 2లో

## మహాకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి



సికింద్రాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరకు హాజరయ్యారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు సీఎంకు వేదాశీర్వచనాలిచ్చారు. సీఎం వెంట మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ ఉన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని రేవంత్‌రెడ్డి ప్రార్థించారు.

మహాకాళి బోనాల జాతర ఘనంగా సాగుతోంది. ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందులు లేకుండా 6 క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. నేడు బోనాలు, ఫలహారబండ్ల ఊరేగింపు, 14న రంగం, పోతరాజుల గావు, అంబారీపై అమ్మవారి ఊరేగింపు జరగనుంది. ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## అరుదైన నటన కోట శ్రీనివాసరావు సొంతం



హైదరాబాద్: ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు పార్థివదేహానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. ఫిల్మ్‌నగర్‌లోని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. కోట శ్రీనివాసరావు మృతి చాలా బాధాకరమన్నారు. సినీపరిశ్రమకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. నటన అంటే ఏవిధంగా ఉండాలో.. 40 ఏళ్ల పాటు నటించి చూపించారన్నారు. .

"ఆయనతో నాకు సన్నిహిత సంబంధం ఉంది. 1999లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్డీయే కూటమి నుంచి భాజపా తరఫున ఎమ్మెల్యే అయ్యారు. ఎంతో ప్రజాసేవ చేశారు. ఆయన ఒకే సీన్‌లో ఏడిపించగలరు, భయపెట్టగలరు. అలాంటి అరుదైన నటన కోట సొంతం. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ భాషల్లో కలిపి దాదాపు 750 సినిమాల్లో నటించారు. పద్మశ్రీ, 7 నంది అవార్డులు రావడానికి ఆయన కృషి, ప్రతిభే కారణం. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నా. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" అని చంద్రబాబు తెలిపారు.

## ఈనెల 26న సింగపూర్‌కి ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి: త్వరలో ఏపీ సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే ప్రధాన అజెండాగా ఈనెల 26 నుంచి 30 వరకు అక్కడ ఆయన పర్యటించనున్నారు.

రాజకీయ, వ్యవస్థీకృత, వ్యాపార వర్గాలతో చంద్రబాబు బృందం సమావేశం కానుంది. నగరాల ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి అంశాలపై చర్చలు జరపనున్నారు. సీఎం చంద్రబాబుతోపాటు మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్, అధికారులు కాటమనేని భాస్కర్, ఎన్ యువరాజ్, కార్తికేయ మిశ్రా, కె కన్నబాబు, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నుంచి సాయికాంత్ వర్మ సింగపూర్ వెళ్లనున్నారు.

## కేరళ సీఎం విజయన్ నివాసానికి బాంబు బెదిరింపు



2లో

## శ్రీశైలం జలాశయానికి తగ్గిన వరద ప్రవాహం



సున్నిపెంట సర్కిల్: శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1,49,826 క్యూసెక్కులు జలాశయంలోకి చేరుతోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 1,15,625 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు నుంచి 20,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 33,015 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

## వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు



2లో

# సంపాదకీయం

## ఆ ఇద్దరికీ నేనే టార్గెట్

పరామర్శల పేరిట ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జరుపుతున్న పర్యటనలు ఎందుకు వివాదాస్పదం అవుతున్నాయి? పరామర్శలతో బాధితులకు సాంత్వన కలిగించాలి గానీ బలప్రదర్శన జరపడం ఏమిటి? పరామర్శల పేరిట జగన్‌రెడ్డి బయలుదేరినప్పటి నుంచి తిరిగి వెళ్లేవరకు ఉద్రిక్తతలు ఎందుకు చోటుచేసుకుంటున్నాయి? పరామర్శ యాత్రలలో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు అతిగా ఆవేశపడటం దేనికి సంకేతం? ఇంతకీ ఈ బలప్రదర్శనలు జగన్‌రెడ్డి బలుపా? వాపా? రాష్ట్రంలో ప్రభుత్వం మారి ఏడాది మాత్రమే అయింది. ఇంతలోనే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అంత వ్యతిరేకత ఏర్పడుతుందా? ఒకవేళ ప్రజల్లో నిజంగానే వ్యతిరేకత ఏర్పడినా ఎన్నికలకు ఇంకా నాలుగేళ్ల వ్యవధి ఉంది. మరి ఇప్పటి నుంచే 'సీఎం సీఎం' అని కార్యకర్తలు, అభిమానులతో నినాదాలు ఇప్పించుకోవడం వల్ల జగన్‌రెడ్డి వెంటనే ముఖ్యమంత్రి అయిపోరు కదా? జగన్ పరామర్శ యాత్రలకు వస్తున్న జనం బలుపునకు సంకేతమని ఆయన మద్దతుదారులు సంబరపడిపోతుండగా, అదంతా వాపేనని, ఒక పథకం ప్రకారం కార్యకర్తలు, అభిమానులను పోగేసి గొడవ చేయిస్తున్నారని కూటమి నేతలు భావిస్తున్నారు. జగన్‌రెడ్డి రాజకీయ ఎత్తుగడలను అర్థం చేసుకోలేనివారు తమకు తోచిన విశ్లేషణలు చేస్తున్నారు. ఏడాది క్రితం జరిగిన ఎన్నికల్లో అనూహ్య పరాజయాన్ని చవిచూసిన ఆయన తేరుకోవడానికి ఎంతో సమయం పట్టలేదు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైన తెలుగుదేశం పార్టీ కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. కొవిడ్ కూడా వచ్చి పడటంతో 2022 వరకు తెలుగుదేశం నాయకులు బయటకు రాలేదు. దానికితోడు ప్రభుత్వం వేధింపులు పెరిగిపోవడంతో ప్రతిపక్షాలు కకావికలం అయ్యాయి. తెలుగుదేశం నాయకులు పలువురు కలుగుల్లో దూరిపోయారు. దీంతో ఆ పార్టీ బలహీనత జగన్‌రెడ్డికి తెలిసిపోయింది. ప్రతిపక్షం నుంచి చెప్పుకోదగిన ప్రతిఘటన ఎదురుకాకపోవడంతో అంతా సవ్యంగా ఉందని జగన్ అండ్ కో భావించారు. ఫలితమే గత ఎన్నికల్లో 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోవడం. తెలుగుదేశం నాయకుల బలహీనతలను గుర్తించిన జగన్‌రెడ్డి.. ఓటమి నుంచి కోలుకొని ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా అధికార పక్షానికి కంటి మీద కునుకు లేకుండా చేయడం కోసం వ్యూహ రచన చేసుకున్నారు. ఫలితమే పరామర్శల సందర్భంగా కార్యకర్తలతో హడావిడి చేయడం. నాలుగేళ్ల తర్వాత జరిగే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే హడావిడి ఎందుకు? అన్న అనుమానం కలగడం సహజం. జగన్‌రెడ్డి తెలివితక్కువవాడు కాదు. రాజకీయంగా ఆయన ఎత్తుగడలు ప్రత్యేకంగా ఉంటాయి. నాలుగేళ్ల తర్వాత జరిగే ఎన్నికల్లో తామే అధికారంలోకి వస్తామన్న భరోసా, ఆత్మస్థైర్యాన్ని కార్యకర్తలు, అభిమానుల్లో నింపడం ప్రధాన ఉద్దేశం అయినప్పటికీ మరో లక్ష్యం కూడా ఇందులో ఉంది. కార్యకర్తల్లో భరోసా కల్పించడానికి మళ్లీ అధికారంలోకి వస్తామని ఏ రాజకీయ పార్టీ అయినా ప్రచారం చేసుకోవడం సహజం. జగన్‌రెడ్డి ఆలోచనలు మాత్రం అంతటితో ఆగిపోవు. ప్రతిపక్షంలో ఉండి కూడా అధికారపక్షాన్ని భయపెట్టడానికి ఆయన వినూత్న ఎత్తుగడలు ఎంచుకున్నారు. తెలుగునాట రాజకీయాలు ఇదివరకులా లేవు. ప్రతిపక్షంలో మనుగడ సాగించడం కష్టతరంగా మారింది. ఈ కారణంగానే 11 సీట్లకు మాత్రమే పరిమితమైనా అధికారపక్షంలో ఉన్న వారిని భయపెట్టే మార్గాన్ని జగన్‌రెడ్డి ఎంచుకున్నారు. ఆయన ఐదేళ్ల పాలనను చూసిన ప్రజలు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తల్లో ఆయనంటే వణుకు ఏర్పడింది. మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే? అన్న భయం సామాన్య ప్రజల నుంచి వివిధ స్థాయిల్లో ఉన్నవారిలో ఏర్పడింది. ఇది గమనించిన జగన్‌రెడ్డి భయపెట్టడాన్నే నమ్ముకున్నారు. ముందుగా సొంత పార్టీ కార్యకర్తల్లో భవిష్యత్తుపై నమ్మకం కలిగించడం ఎలా? ఆ తర్వాత అధికార కూటమి నాయకులు తన జోలికి, తమ వాళ్ల జోలికీ రాకుండా చేయడం ఎలా? అన్న దానిపై కసరత్తు చేశారు. ఈ కసరత్తు నుంచే భయపెట్టాలి అన్న ఆలోచన వచ్చింది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తాడంటారా? అన్న ప్రశ్న ప్రతి ఇద్దరిలో ఒకరి నుంచి వస్తోంది.

ఆయన మళ్లీ గెలిస్తే పరిస్థితి ఏమిటి? అన్న భయం కూడా వారిలో వ్యక్తమవుతోంది. రాజకీయాలతో సంబంధం లేనివారిలో అలాంటి భయాందోళనలు ఉంటే అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి నేతల్లో కూడా ఇలాంటి భయాందోళనలు ఉండటం ఆశ్చర్యంగా ఉంది. దీన్నిబట్టి జగన్‌రెడ్డి ఎత్తుగడ ఫలించినట్టే కదా! పరిస్థితి ఎంత వరకూ వెళ్లిందంటే అధికారుల్లోనూ ఈ భయం ఏర్పడింది. ఫలితంగా వారు చురుగ్గా వ్యవహరించలేకపోతున్నారు.

జగన్ హయాంలో వలె ఇప్పుడు గుడ్డిగా పై నుంచి వచ్చే ఆదేశాలను అమలు చేయడానికి నిరాకరిస్తున్నారు. ప్రతి విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే తాము టార్గెట్ కాకూడదన్న ఉద్దేశంతోనే అధికారులు అతి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఫలితంగా ప్రభుత్వంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు పట్టు రాలేదన్న అభిప్రాయం ఏర్పడుతోంది. అధికారుల్లో ఎవరిని నమ్మాలో తెలియని పరిస్థితి. ఏ ఉద్దేశంతో తమది మంచి ప్రభుత్వం అని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రకటించుకున్నారో గానీ అధికార యంత్రాంగం సహాయ నిరాకరణ వల్ల మంచి ప్రభుత్వం నినాదం కాస్తా మెతక ప్రభుత్వం అన్న అభిప్రాయంగా మారిపోయింది! రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందా? లేక జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నారా? అని తెలుగుదేశం కార్యకర్తలు ప్రశ్నించే వరకు పరిస్థితి వెళ్లింది. అంటే, జగన్‌రెడ్డి ఎత్తుగడ సక్సెస్ అయినట్టే కదా? అధికారంలో ఉన్నప్పుడే కాదు.. ప్రతిపక్షంలో, అది కూడా 11 సీట్లకు పరిమితమై కూడా భయపెట్టగలగడం ఆయన ప్రత్యేకత. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఈ పరిస్థితి ఏర్పడటం వింతగా ఉంది. అధికారంలో ఉండి కూడా భయం నీడలో బతకడం ఆశ్చర్యంగా ఉంది. ఈ భయం కారణంగా చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ వంటి వారిని మినహాయిస్తే, మిగతా నాయకులు ప్రస్తుతానికి అధికారం అనుభవిద్దాం, 2029 తర్వాత ఏం జరిగినా మనం సేఫ్‌గా ఉందాం అన్న ధోరణిని అలవర్చుకుంటున్నారు.భయపెట్టే ప్లాన్ సత్ఫలితాలు ఇస్తుండటంతో జగన్ అండ్ కో మరింతగా రెచ్చిపోతున్నారు. ఈ క్రమంలోనే రప్పా రప్పా నరుకుతాం అన్న నినాదాన్ని అందుకున్నారు. వైసీపీ నాయకుల నుంచి కార్యకర్తల వరకు ఇప్పుడు ఈ పదాలే ఫ్యాషన్ అయ్యాయి. మామిడి రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదంటూ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో జగన్‌రెడ్డి చేపట్టిన తాజా పరామర్శ యాత్రలో కొంత మంది కార్యకర్తలు.. పోలీసు అధికారుల చేతులు నరుకుతామని హెచ్చరికలు చేశారు. పనిలో పనిగా 'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్‌పై దాడి చేశారు. అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే కాదు.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా దాడులు చేయగలమని రుజువు చేసుకుంటున్నారు. పోలీసుల చేతులు నరుకుతామని రంకెలు వేసినవారు స్వేచ్ఛగా తిరగడం దేనికి సంకేతం? మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కినట్టుగా ప్రతిపక్షంలో ఉండి కూడా ఇటు అధికారులను, అధికార పార్టీ నాయకులను భయపెట్టడంతో పాటు మరోవైపు మీడియాపై దాడులకు తెగబడుతున్న జగన్ అండ్ కో.. కూటమి ప్రభుత్వమే రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని నిందిస్తున్నారు.

# కోట శ్రీనివాసరావు మృతి
# సినీ రంగానికి తీరని లోటు..

మొదటిపేజీ తరువాయి

### కోట శ్రీనివాసరావు మృతి సినీ రంగానికి తీరని లోటు: రేవంత్‌రెడ్డి

కోట శ్రీనివాసరావు మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన విలక్షణ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని తెలిపారు. ఆయన మృతి సినీ రంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### మంచి సంస్కారం కలిగిన నటుడిని కోల్పోయాం: వెంకయ్యనాయుడు

ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు మరణం చాలా బాధాకరమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. కోట భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. "ఆయన విలక్షణ నటుడు, మానవతావాది. వందలాది సినిమాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారు. శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజలకు సేవ చేశారు. కుమారుడి అకాల మరణంతో కోట బాగా కుంగిపోయారు. మంచి సంస్కారం కలిగిన నటుడిని కోల్పోయాం. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నా" అని వెంకయ్యనాయుడు తెలిపారు.

### తెలుగు భాష.. యాస తెలిసిన నటుడు: పవన్‌కల్యాణ్

"తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణమైన నటనకు చిరునామాగా నిలిచిన కోట శ్రీనివాసరావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. తెలుగు తెరపై ప్రతినాయకుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్నమైన పాత్రలు పోషించారు. తెలుగు భాష... యాసలపై ఆయనకు మంచి పట్టు ఉంది. ఓ పిసినారిగా, ఓ క్రూరమైన విలన్‌గా, ఓ మధ్య తరగతి తండ్రిగా, ఓ అల్లరి తాతయ్యగా.. ప్రతి పాత్రలో ఒదిగిపోయారు. నా మొదటి చిత్రం 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి..'లో ఆయన ముఖ్యమైన పాత్రలో ప్రేక్షకులను అలరించారు. ఆ తర్వాత పలు సినిమాల్లో కలిసి నటించాం. కోట శ్రీనివాసరావు డైలాగ్ చెప్పే విధానం, హావభావాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయి. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను"

### విభిన్న పాత్రలను పోషించిన విలక్షణ వెండితెర నటుడు: కేసీఆర్

కోట శ్రీనివాసరావు మృతికి మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన విభిన్న పాత్రలను పోషించిన విలక్షణ వెండితెర నటుడు అని తెలిపారు. ప్రేక్షక హృదయాల్లో తన స్థానాన్ని పదిలపరుచుకున్నారని చెప్పారు. కోట మరణంతో సినీరంగం ఒక గొప్ప నటుడుని కోల్పోయిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

### పాత్ర ఏదైనా ఆయన మాత్రమే చేయగలడు: చిరంజీవి

"లెజెండరీ యాక్టర్, బహుముఖ ప్రజ్ఞాశాలి కోట శ్రీనివాసరావు ఇక లేరనే వార్త ఎంతో కలచివేసింది. 'ప్రాణం ఖరీదు' తో ఆయన నేనూ ఒకేసారి సినిమా కెరీర్ ప్రారంభించాం. ఆ తర్వాత వందల కొద్దీ సినిమాల్లో ఎన్నెన్నో విభిన్నమైన పాత్రల్లో నటించి, ప్రతి పాత్రని తన విలక్షణ, ప్రత్యేక శైలితో అలరించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయారు. కామెడీ, విలన్, సపోర్టింగ్ క్యారక్టర్ ఇలా ఏ పాత్ర అయినా తను మాత్రమే చేయగలడన్న గొప్పగా నటించారు. ఇటీవల ఆయన కుటుంబంలో జరిగిన వ్యక్తిగత విషాదం ఆయన్ని మరింత మానసికంగా కుంగదీసింది. కోట శ్రీనివాసరావులాంటి నటుడు లేని లోటు చిత్ర పరిశ్రమకి, సినీ ప్రేమికులకి ఎన్నటికీ తీరనిది. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా"

### సినీ పరిశ్రమ 'కోట' కూలిపోయింది: తనికెళ్ల భరణి

కోట శ్రీనివాసరావు పార్థివదేహానికి.. నటుడు తనికెళ్ల భరణి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కోట శ్రీనివాసరావుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సినీ పరిశ్రమ 'కోట' కూలిపోయిందన్నారు. ఆయనతో వ్యక్తిగతంగా దశాబ్దాలకు పైగా పరిచయం ఉందని చెప్పారు. సామాన్య మధ్యతరగతిలో పుట్టి అంచలంచెలుగా సినీ శిఖరంగా ఎదిగిన ఆయన ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. వేసిన ప్రతి వేషం సంపూర్ణ నటుడిగా ఆయనకు గుర్తింపు తెచ్చిందని వివరించారు. నాటకాలు అంటే కోట శ్రీనివాసరావుకు ఎనలేని ఆసక్తి అని.. అదే సినీ రంగ ప్రవేశానికి పునాది వేసిందని గుర్తుచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

"కోట శ్రీనివాసరావు గారు.. ఆ పేరే చాలు. ఎనలేని నటనా చాతుర్యం. ప్రతి పాత్రకు తనదైన శైలిలో ప్రాణం పోసిన మహానటుడు. నా సినీ ప్రయాణంలో ఆయనతో నటించిన, పంచుకున్న క్షణాలు ఎప్పటికీ చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా" – ఎన్టీఆర్

"కోట శ్రీనివాసరావుగారి మరణ వార్త నన్నెంతో కలచివేసింది. నటనలో నిష్ణాతుడు, పోషించిన ప్రతి పాత్రకు ప్రాణం పోసిన లెజెండ్. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. ఓం శాంతి" – రాజమౌళి

"ఒక దిగ్గజ నటుడు.. మంచి మనసు ఉన్న వ్యక్తి.. పద్మశ్రీ కోట శ్రీనివాసరావు గారు తెలుగు సినిమాపై చెరగని ముద్ర వేశారు. నాకెంతో ఇష్టమైన నటుల్లో ఆయన ఒకరు. ఆయన మరణ వార్త విని నా హృదయం ముక్కలైంది" – మంచు మనోజ్

"విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గారి మరణం తెలుగు ఇండస్ట్రీకి మాత్రమే కాదు ఇండియన్ సినిమాకు తీరని లోటు. ఎన్నో సినిమాల్లో ఆయన నటన అద్భుతం. స్క్రీన్ మీద కొన్నిసార్లు భయపెట్టి.. ఇంకొన్నిసార్లు కోపం తెప్పించి.. మరికొన్నిసార్లు కడుపులు చెక్కలయ్యేలా నవ్వించి.. చివరికి ఇలా మనకు బాధ మిగిల్చి వెళ్లిపోయారాయన. ఆయన గురించి చెప్పేంత అనుభవం నాకు లేదు కానీ, అలాంటి నటుడు మళ్లీ తెలుగు ఇండస్ట్రీకి దొరకరు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నా" – సాయి దుర్గా తేజ్

"కోట శ్రీనివాసరావు మరణ వార్త నన్నెంతో కలచివేసింది. వెండితెర ఒక గొప్ప నటుడిని కోల్పోయింది. 'సత్యం' సినిమా వల్ల ఆయనతో కలిసి వర్క్ చేసే అవకాశం నాకు లభించింది. ప్రతి నాయకుడిగా వివిధ భాషా చిత్రాల్లో ఆయన నటించారు. రాంగోపాల్ వర్మ రూపొందించిన 'సర్కార్'లో ఆయన నటన ఎప్పటికీ మరవలేనిది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా" – విశాల్

"సినీ రంగంలో ఉన్న అతి కొద్దమంది గొప్ప నటుల్లో కోట శ్రీనివాసరావు ఒకరనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆయన నటనతో నా సినిమాలు 'శివ', 'గాయం', 'మనీ', 'సర్కార్', 'రక్త చరిత్ర' మరింత ప్రభావవంతంగా వచ్చాయి. అది వెలకట్టలేనిది. కోట శ్రీనివాసరావు గారు మీరు ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయి ఉండవచ్చు. కానీ, మీ పాత్రలు బతికే ఉంటాయి" – దర్శకుడు రాంగోపాల్‌వర్మ

"కోట శ్రీనివాసరావును చూస్తూ, ఆరాధిస్తూ.. ఆయన్నుంచి నేర్చుకుంటూ పెరిగాను. ఆయన నా కుటుంబంలో వ్యక్తిలాంటి వారు. ఆయనతో కలిసి పని చేసిన క్షణాలు.. నాకు తీపి జ్ఞాపకాలు. కోట శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" – సినీనటుడు రవితేజ

"కోట శ్రీనివాసరావు లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నా. నటన ఉన్నంత కాలం ఆయన ఉంటారు. కోట శ్రీనివాసరావు నటరాజపుత్రులు. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తి. దాదాపు 4 దశాబ్దాల పాటు మేము కలిసి పనిచేశాం" –బ్రహ్మానందం

"కోట శ్రీనివాసరావు గారు లేరన్న వార్త కలచివేసింది. ఆయన తెలుగు సినిమా లెజెండ్. విలక్షణ నటుడు. లక్ష్మీపతి, గురు నారాయణ, సాంబశివుడు, తాడి మట్టయ్య.. ఇలా తాను ఎంపిక చేసుకున్న ప్రతి పాత్రకు ప్రాణం పోశారు. ఓ శకం ముగిసింది. ఓ శాంతి" – నారా రోహిత్

# వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి

పట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ప్రయత్నాలు మొదలు పెట్టారు. నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు ఎక్స్ వేదికగా కీలక ప్రకటన చేశారు. 2025-2030 మధ్య కాలంలో కోటి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల కల్పన హామీ దాదాపు పూర్తయిందన్నారు. గడిచిన ఐదేళ్లలో 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగా.. దాదాపు 39 లక్షల మందికి ఉపాధి కల్పించినట్లు నీతీశ్ చెప్పారు. గతంతో పోల్చుకుంటే ఈసారి రెట్టింపు ఉద్యోగాలు కల్పించబోతున్నామన్నారు. కేవలం ప్రభుత్వ సెక్టార్‌లోనే కాకుండా ప్రైవేటు, ఇతర పారిశ్రామిక రంగాల్లో ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు నీతీశ్ పేర్కొన్నారు." ప్రస్తుత ప్రభుత్వ హయాంలో 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. ప్రైవేటు రంగంలో మరో 39 లక్షల మందికి ఉపాధి కల్పించాం. గతంలో ఇచ్చిన 50 లక్షల ఉద్యోగాల హామీ దాదాపు నెరవేరినట్లే. ఇప్పుడు లక్ష్యాన్ని రెట్టింపు చేస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలిస్తాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కొత్త ఉద్యోగాలను సృష్టిస్తాం. ప్రధానంగా పారిశ్రామిక రంగాల్లో యువతకు ఉపాధి చూపిస్తాం" అని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. బిహార్‌లో ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో ఎన్నికలు జరిగే అవకాశముంది.

# కేరళ సీఎం విజయన్ నివాసానికి బాంబు బెదిరింపు

మొదటిపేజీ తరువాయి



తిరువనంతపురం: కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధికారిక నివాసానికి బాంబు బెదిరింపు వచ్చింది. తంపనూరు పోలీస్ స్టేషన్‌కు గుర్తు తెలియని వ్యక్తులు ఇ-మెయిల్ పంపారు. క్లిఫ్ హౌస్ వద్ద బాంబు పేలుళ్లు జరగబోతున్నాయంటూ ఇ-మెయిల్‌లో పేర్కొన్నారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయన నివాసంలో విస్తృతంగా తనిఖీలు చేసి.. అది నకిలీ ఇ-మెయిల్‌గా తేల్చారు.

కావాల్సింది సారీ కాదు.. న్యాయం: లాకప్‌డెత్ మరణంపై విజయ్

"బాంబు బెదిరింపు తర్వాత ముఖ్యమంత్రి నివాసాన్ని డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌లతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాం. కానీ ఎక్కడా అనుమానాస్పదంగా కనబడలేదు" అని పోలీసులు వెల్లడించారు. తనిఖీల సమయంలో సీఎం విజయన్, ఆయన కుటుంబం విదేశాల్లో ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కీలక సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఇటీవల వచ్చిన బాంబు బెదిరింపుల వ్యవహారంతో తాజాగా వచ్చిన ఇ-మెయిల్‌కు సంబంధం ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# చాలా దారుణమైన వ్యాఖ్యలు.. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయాలి: కవిత

హైదరాబాద్: తనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మల్లన్నపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఆమె ఫిర్యాదు చేశారు. విచక్షణాధికారాలు ఉపయోగించి ఆయన్ను ఎమ్మెల్సీ పదవి నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు."తెలంగాణలో మహిళలకు ప్రత్యేకమైన గౌరవం ఉంటుంది. బోనం ఎత్తుకున్న ఆడబిడ్డను అమ్మవారిలా చూసే సంస్కృతి మనది. ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో మహిళలు రాజకీయాల్లోకి వస్తూ ప్రజా సమస్యలపై మాట్లాడుతున్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు పరుషపదజాలంతో విమర్శలు చేస్తే వచ్చేవాళ్లు కూడా వెనక్కి తగ్గే పరిస్థితి ఉంటుంది. ఉచ్ఛరించలేని దారుణమైన వ్యాఖ్యలను మల్లన్న చేశారు. ఆడబిడ్డలు రాజకీయాల్లోకి రావద్దా?ఏదైనా ఉంటే అంశం ప్రాతిపదికన మాట్లాడాలి తప్ప ఏం మాటలివి? దాదాపు ఏడాదిన్నరగా బీసీ సమస్యలపై తెలంగాణ జాగృతి తరఫున పోరాటం చేస్తున్నాం. ఏ రోజూ తీన్మార్ మల్లన్నను ఒక్క మాట కూడా అనలేదు. నన్ను ఆయన ఎందుకు అలా అన్నారో తెలియదు. వాళ్లిద్దరిపై ఫ్రస్ట్రేషన్ మాపై చూపిస్తామంటే కుదరదు..తీన్మార్ మల్లన్న ఆగ్రహం

తెలంగాణ ప్రజలు పరుష పదజాలాన్ని సహించరు. మల్లన్న చేసిన వ్యాఖ్యలకు ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు జాగృతి కార్యకర్తలు వెళ్లారు. సామాన్యులపై కాల్పులు జరిపేంత క్రూరత్వం ఎందుకు?ఇది ప్రజాస్వామ్యం. దీనిలో అనేకమంది ప్రజల జీవితాలు ముడిపడి ఉన్నాయి. జాగృతి ఎన్నో కార్యక్రమాలు చేసింది.. అందులో బీసీ ఉద్యమం ఒకటి. ఇంకా చాలా కార్యక్రమాలు చేస్తాం. నాలాంటి వాళ్లను కోట్లాది మందిని తయారు చేస్తా. తక్షణమే తీన్మార్ మల్లన్నను సీఎం రేవంత్ అరెస్ట్ చేయించాలి. మల్లన్న చేసిన వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్‌ను కలుస్తాం" అని కవిత అన్నారు.

డీజీపీకి కవిత ఫిర్యాదు

తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై డీజీపీకి కవిత ఫిర్యాదు చేశారు. పెద్ద ఎత్తున జాగృతి కార్యకర్తలతో ఆమె డీజీపీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గచ్చిబౌలిలో వాట్సప్ కోడ్‌తో డెకాయ్ ఆపరేషన్.. లొకేషన్‌కు వచ్చిన 14 మంది

హైదరాబాద్: నగరంలోని గచ్చిబౌలిలో గంజాయి వినియోగదారులపై 'ఈగల్' టీమ్ పోలీసులు డెకాయ్ ఆపరేషన్ చేపట్టారు. పోలీసులు పేర్కొన్న లొకేషన్‌కి 14 మంది రావడంతో వారిని డీఅడిక్షన్ సెంటర్లకు తరలించారు. వివరాల్లోకి వెళితే..ఇటీవల మహారాష్ట్రకు చెందిన గంజాయి సరఫరాదారు సందీప్‌ను ఈగల్ టీమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి ఫోన్‌లోని కాంటాక్ట్ లిస్ట్ ద్వారా డెకాయ్ ఆపరేషన్ నిర్వహించారు. 'భాయ్ బచ్చా ఆగయా భాయ్' వాట్సప్ కోడ్‌తో గంజాయి వచ్చిందంటూ కస్టమర్లకు పోలీసులే మెసేజ్ చేశారు. దీంతో ఆ లొకేషన్‌కు 14 మంది గంజాయి వినియోగదారులు వచ్చారు. వీరిలో ఐటీ ఉద్యోగులు, రిలేషన్‌షిప్ మేనేజర్లు, ఆన్‌లైన్ ట్రేడర్లు, విద్యార్థులు, డెంటల్ టెక్నీషియన్లు ఉన్నారు. ఓ వ్యక్తి తన భార్య, నాలుగేళ్ల కుమారుడితో అక్కడికి రావడం గమనార్హం. ఈ 14 మందికి నిర్వహించిన యూరిన్ టెస్టులో పాజిటివ్ రావడంతో వారిని డీఅడిక్షన్ సెంటర్లకు తరలించారు.

# తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షిస్తూ లోకకళ్యాణార్థం

- హైదరాబాద్ ఈ నెల 14, 15, 16, తేదీలలో చండీయాగం
- ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో
- ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి

**జనసముద్రం న్యూస్ జులై 14 ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వల్లభాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవస్థానం ఆలయ అర్చకులు ధూప దీప నైవేద్య సంఘం హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ ధూప దీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, అర్చక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి



పంచకుండాత్మక చండి కుబేర పాశుపత యాగము హైదరాబాద్ తుల్జాభవన్ ధర్మశాల కాచిగూడ నందు ఈనెల స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాడమాసం తేదీ 14, సోమవారం రోజు గణపతి పూజ తో ప్రారంభమై తేది 16, బుధవారం మహా పూర్ణాహుతి తెలంగాణ ప్రభుత్వానికి వేదమహాదా ఆశీర్వచనం పండిత సత్కారం అన్నప్రసాద వితరణతో యాగం సంపూర్ణం అవుతుందనే ఈ విషయము గురించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత విశిష్టమైనటువంటి యాగాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో దూప దీప నైవేద్య అర్చకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అందరు కూడా యాగ ప్రారంభం రోజు 14 వ తారీకు చేరుకోవాలని తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా ఉండి రాజ్య పరిపాలన సస్యశ్యామలంగా సాగాలని లోకకళ్యాణార్థం నిర్వహించేటువంటి యాగానికి హన్మకొండ జిల్లా అర్చకులు అందరూ హాజరు అవ్వాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు.

# ఎస్సీ బాలుర హాస్టల్లో కనీస సౌకర్యాలు కరువు..

- తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్న విద్యార్థులు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

**జనసముద్రం న్యూస్ జులై 14 ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్సి బాలుర హాస్టల్లో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నమన్న హాస్టల్ విద్యార్థులు. హాస్టల్ మొత్తంలో 32 మంది విద్యార్థులు ఉన్నట్లు పేర్కొన్నారు కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నామని చెప్పుకొచ్చారు, దాదాపు మూడు రోజులుగా వార్డెన్ విధులకు రాక విద్యార్థుల కనీస అవసరాలను పట్టించుకోక పోవడంతో విద్యార్థుల చదువులలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వేళకు పాఠశాలకు వెళ్లలేక పోతున్నామని హాస్టల్లో ఉన్న 8 టాయిలెట్స్ లో కేవలం ఒక్కటే పనిచేయడం మిగతావి పనిచేయకపోవడం బాత్రూంలు సరిగా




లేక స్నానాలు చేయకపోవడం వల్ల విద్యార్థులకు చర్మ సంబంధమైన తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని హాస్టల్లో దోమలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయని అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే కాలం అయినందున సరైన బెడ్స్, పరుపులు, దుప్పట్లు లేనందున దోమలు కుట్టి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని తాము బెడ్స్ లేక క్రిందనే పడుకుంటున్నామని రాత్రి వేళల్లో విష పురుగులు, పాములు, తేళ్లు వస్తుండడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎస్సీ హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులు యొక్క తీవ్ర ఆవేదనను తెలియజేశారు. హాస్టల్లో తనిఖీ చేయాల్సినటువంటి అధికారులు కనీసం హాస్టల్ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని హాస్టల్లో బాధ్యతలు నిర్వహించాల్సిన వార్డెన్స్ సరిగా పట్టించుకోవట్లేదు అని హాస్టల్లో ఉన్నటువంటి



విద్యార్థులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి మాకు కావలసినటువంటి ఏర్పాట్లు చేసి మా యొక్క ఉజ్వల భవిష్యత్తుకు ఎటువంటి ఆటంకాలు రాకుండా చక్కని విద్యను నేర్చుకునే దిశగా మమ్ములను పట్టించుకుంటారని ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పీడిత ప్రజల పక్షపాతి ప్రతిఘటనోద్యమ కార్యకర్త కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై పోరాడుదాం

- కే, గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పిలుపు

**జనసముద్రం న్యూస్ కొత్తగూడ (జూలై 14 2025)**

13 జులై 2025 రోజు కామ్రేడ్ యాదగిరి యుగంధర్ సంతాప సభను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఇడంపాక శ్రీశైలం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకుల అధ్యక్షతన సంతాప సభను నిర్వహించడం జరిగింది, ఈ యొక్క సంతాప సభకు ముందు తన చిత్రపటానికి పువ్వులువేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి కామ్రేడ్ యుగేందర్ కు వినమ్రంగ విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం ఈ యొక్క సంతాప సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కామ్రేడ్ కే, గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాట్లాడుతూ కామ్రేడ్ యాదగిరి యుగంధర్




తను చిన్న వయసు నుంచే విప్లవ కమ్యూనిస్టు భావజాలాన్ని అలవర్చుకొని క్రమంగా తను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో కొనసాగుతున్న గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో, రైతాంగ ఉద్యమాలలో, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, వరి కూలి రేట్లు, తునికాకు, తదితర ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించి, రాజ్యం ప్రయోగించిన రాజ్య హింసలో భాగంగా అనేకమైన అక్రమ కేసులు, నిర్బంధాలు, నెలల తరబడి జైలు జీవితాలు గడిపిన గుండె నిబ్బరంతో మొండిగా దండిగా విప్లవోద్యమంలో తను చివరి శ్వాస వరకు విప్లవోద్యమంలో పనిచేసి అమరుడైన కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై నేడు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఉద్యమకారులను అంచి వేస్తున్న అక్రమంగా జైల్లో బంధిస్తూ ఎన్కౌంటర్లు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అంతిమంగా కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై తుది కంఠ పోరాడుదామని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ,నందగిరి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిన్న చంద్రన్న, పూనెం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. వజ్జ సారయ్య, బూర్కా వెంకటయ్య, ఆగబోయిన నరసక్క పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు, నాయి బ్రాహ్మణ సంఘం నోపా సభ్యులు లింగంపల్లి దయానంద్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మిడతపల్లి యాకయ్య, గుజ్జు దేవేందర్, ఎలకంటి రాజేందర్ లు పాల్గొని ప్రసంగించారు. వీరితోపాటు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కమిటీ నాయకులు మరియు న్యూ డెమోక్రసీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై క్షేత్రస్థాయిలో మార్నింగ్ వాక్ లో పర్యటించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో మార్నింగ్ వాక్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పర్యటించారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిని, వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా కాలనిలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఎక్కడికి వచ్చాయో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు, త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే త్వరితగతన బిల్లులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక



పట్ల అధికారులు పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఎవరికి ఇల్లు రాలేదని ఈ ప్రభుత్వంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని మొదటి విడతగా ఆలేరు నియోజకవర్గంలో 3500 ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఈ ప్రజాప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు.

# విద్యుత్ షాక్ కు గురైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దంపతులను పరామర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 14**



జైనూర్: జైనూర్ మండలం గూడమామడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సోహెల్ ఖాన్ దంపతులు ఇటీవల కూలర్ ప్లగ్ పెడుతుండగా విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయాల పాలయ్యారు.చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఆదివారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.సోహెల్ ఖాన్ దంపతులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆమె వెంట మాజీ సర్పంచ్ కుంరం కేశవ్ రావు,గేడం గోపీచంద్, హిసఖాన్, లాయక్ ఖాన్, దస్త వీర్ ఖాన్, ముబారక్ ఖాన్, సాయత్ ఖాన్, సాయిద్ స్మైల్ తదితరులు ఉన్నారు.

# లక్కిరెడ్డి పల్లెలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ జూలై 14**



లక్కిరెడ్డిపల్లె టౌన్ నందు బూత్ నెంబర్ 15 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మంగా చేపట్టిన వంటి సుపరిపాలన తొలి అడుగు లోని కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజవర్గం టిడిపి యువ నాయకులు సయ్యద్ ముక్తార్ అహ్మద్ ఇంటింటికి తిరిగి తల్లికి వందనం పింఛన్లు. గ్యాస్ సిలిండర్లు వారికి అందుతున్నాయా లేదా తెలుసుకోవడం జరిగినది తెలుగుదేశం ప్రభుత్వంలో అన్ని మాకు సకాలంలో అందుతున్నాయి అని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మూడు ర రోజుల క్రితం చింతగూడ గ్రామంలో మిషన్ భగీరథ పైపులు పగిలిన పట్టించుకోని అధికారులు

**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జన్నారం మండలం**




జులై 13 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో గత ఐదు రోజుల క్రితం ఒక ఇంటి నిర్మాణం చేయుట కొరకు లెవలింగ్ ట్రాక్టర్ తో లెవెల్ చేసేటప్పుడు మిషన్ భగీరథ సప్లై చేసే పైపు పగలడంతో ఆనాటి నుండి నేటి వరకు నీరు అందక గ్రామ ప్రజలు చాలా ఇబ్బందుల పాలు పడుతున్నరూ అయినప్పటికీ చింతగూడ గ్రామపంచాయతీ అధికారులు కానీ మిషన్ భగీరథ అధికారులు గానీ చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు దానితో నీటి సరఫరా లేక ప్రజలు నాన్న రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పై తక్షణమే ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని మిషన్ భగీరథ పైపు లైన్లను రిపేరు చేసి గ్రామ ప్రజలకు నీళ్ల అందియాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు

# కోరిన కోరికలు తీర్చే నల్ల పోచమ్మ ముత్యాలమ్మ

**మల్కాజిగిరి జన సముద్రం న్యూస్ జూలై 13**




ఓల్డ్ నేరేడ్మెట్ మల్కాజిగిరిలి: కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే తల్లి ఆషాఢమాస బోనాలు పురస్కరించుకొని ఓల్డ్ నేరేడ్మెట్ లోని అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ ప్రాంగణంలోని శ్రీ నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నల్లపోచమ్మ , ముత్యాలమ్మ అమ్మవార్లని శాకాంబరీ అలంకరణ చేశారు.ఆలయ ప్రధాన అర్చకుడు మాట్లాడుతూ ప్రతి ఏటా ఆషాఢమాసాని పురస్కరించుకొని అమ్మవారాలను శాకాంబరీ అలంకరణ చేసి బోనాలు పండగను ఘనంగా నిర్వహిస్తామని భక్తులు కూడా అధికంగా పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# చింతగూడ శ్రీ లక్ష్మీదేవి ఆలయ ఎండోమెంట్ సిబ్బంది వలన కనుమరుగైన బల్బులు

**చిన్న సముద్రం న్యూస్ రిపోర్టర్ జొన్నర మండలం**




జూలై 13 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ శ్రీ లక్ష్మీదేవి ఆలయ కమిటీ కమాన్ చింతగూడెం మెయిన్ రోడ్డు వద్ద ఉన్నందున దానికి చింతగూడ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల క్రితం బల్బులు అమర్చినారు గత వారం రోజుల క్రితం శ్రీ లక్ష్మీదేవి కమాన్ కు వాల్ పెయింటింగ్ ఏపిస్తామని చెప్పి ఎండోమెంట్ అధికారైన రమణ వాటికున్న గ్రామపంచాయతీ బిగించిన బల్బులను తొలగించి వాల్ పెయింటింగ్ రాసి వదిలేసినారు అప్పటినుండి చీకటి అయితే ఏ పాములు కుడుతాయో ఎ తేళ్ళు కుడతాయో అనే భయంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురైతున్నారు ఐనప్పటికీ ఎండోమెంట్ అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు కావున ఎండోమెంట్ అధికారులపై పై అధికారులు చర్య తీసుకొని బల్బులను వెంటనే అమర్చి గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# ఘనంగా పోచమ్మ మహంకాళి అమ్మవార్ల బోనాల జాతర

- దర్శించుకున్న మెట్టు బ్రదర్స్

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.14) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల పరిధిలోని నెమరగోముల గ్రామంలో పోచమ్మ,మహంకాళి అమ్మవార్ల బోనాల జాతర ఘనంగా నిర్వహించడం జరిగింది.బోనాల జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న మెట్టు బ్రదర్స్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్స్ అండ్ క్రషర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పన్నాల ప్రతాప్ రెడ్డి,మెట్టు అంజి రెడ్డి,మెట్టు సంజీవ రెడ్డి,ఏనుగుల ఐలయ్య,మెట్టు రవీందర్ రెడ్డి,మెట్టు ప్రభాకర్ రెడ్డి,ఆముదాల పాండు తదితరుల పాల్గొన్నారు.

# మహానటుడు కోట శ్రీనివాసరావు గారి మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ తీవ్రసంతాపం వ్యక్తం చేసిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం.

**జనసముద్రం న్యూస్ జూలై 13 బ్యూరో చీఫ్**
బ్యాంకు ఉద్యోగిగా పనిచేస్తూ నాటక రంగం పట్ల ఉన్న ఆసక్తితో అనేక నాటకాలలో మంచి పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు ప్రేక్షక అభిమానం పొందారు. అనంతరం ప్రాణం ఖరీదు చిత్రం ద్వారా సినీ రంగప్రవేశం చేసిన శ్రీ కోట ప్రతిఘటన చిత్రం ద్వారా సినీ రంగంలో తన విశ్వరూపం ప్రదర్శించి కోట్లాది మంది ప్రజల అభి మానం పొందారు. అనేక భాషా చిత్రాలలో నటించిన కోట శ్రీనివాసరావు 750 కి పైగా చిత్రాలలో నటించి ఉభయతెలుగు రాష్ట్ర ప్రజల అభిమాన నటు ప్రసిద్ధి చెందిన మహానటుడు కోట శ్రీనివాసరావు మృతి చెందడం పట్ల



గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ సంతాపం వ్యక్తం చేశారు ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో బ్రాహ్మణ యువజన మహాసభ నిర్వహించినప్పుడు శాసనసభ్యునిగా ఉన్న శ్రీ కోట శ్రీనివాసరావు బ్రాహ్మణ యువజన మహాసభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారని, ఆ సమయంలో తాను ఖమ్మం జిల్లా బ్రాహ్మణ యువజన సంఘం అధ్యక్షునిగా ఉన్నానని రామా వజ్జల. రవికుమార్ శర్మ తెలియజేశారు. కోట్లాదిమంది ప్రజల అభిమానం పొందిన మహానటుడు శ్రీ కోట శ్రీనివాసరావు మృతి పట్ల గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సంతాపం తెలియజేస్తూ ఉందని శ్రీ కోటకు ఆత్మ శాంతిని కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆర్. కె. రామా వజ్జల తెలియజేశారు.

# పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా - సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ

- గ్రామల్లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం ప్రారంభం
- రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థినే గెలిపించుకుందాం
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా – సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోనేరుపల్లెలో గ్రామ ఇంచార్జి ముద్దం తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షుడు కాసు



వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి నాయకత్వంలో మండలాన్ని అన్నిరకాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం సాంబయ్యపల్లె గ్రామంలో ఎమ్మెల్యే గారి నిధులతో చేపడుతున్న 10 లక్షల సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్ గౌడ్, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, అనుమల్ల సత్యం, పెద్ది రాజేందర్, బొడిగె తిరుపతి, కట్టెకోల లక్ష్మణ్, చుప్ప శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, పెరుక శ్రీనివాస్, కాల్వ అనిల్, ఉదారం వేణు, గజ్జెల అశోక్, లింగంపల్లి మల్లయ్య, కొత్తపల్లి కరుణాకర్, ఆవుల కనుకయ్య, జాడి రాజు గొల్లె సంపత్, బండారి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయిలో పేదలకు విద్య వైద్యం అందిస్తాం.

- లక్షెట్టిపేట, దండేపల్లి మీటింగ్ లలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యలు.
- ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తుంది.
- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది
- కేసీఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడు.

**జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట, జూలై 13:**
కార్పొరేట్ స్థాయిలో పేదలకు విద్య వైద్యం అందిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట లో నూతనంగా నిర్మించిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని వైద్యరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,



జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు,ఐ టీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల అసలు వడ్డీలను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడని తెలంగాణ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఒకవైపు గత అప్పులను అధిగమిస్తూ మరో వైపు ప్రజా పాలనలో అందరికీ న్యాయం చేస్తున్నామని వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వం పేదలకు విద్య, వైద్య విషయంలో ఎక్కడ రాజీ పడకుండా పాలన సాగిస్తోందన్నారు. అనంతరం వైద్యరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా మాట్లాడుతూ లక్షెట్టిపేటలో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆధునాతన వసతులతో ఈ ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక శ్రద్ధతో ప్రజలకు ఆసుపత్రితోపాటు కార్పొరేట్ స్థాయిలో పాఠశాల, కళాశాలను నిర్మించి చరిత్రలో నిలిచిపోయారన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి మంత్రులు భోజనం చేశారు. జిల్లా సమూల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు వివరించారు. అనంతరం దండేపల్లి మండలంలోని రెబ్బన పల్లి గ్రామంలో ఇందిర మహిళా శక్తి సోలార్ ప్రాజెక్ట్ ( పైలెట్ ప్రాజెక్ట్) ను పశంకుస్థాపన చేసి, ప్రజలనుద్దేశించి మాట్లాడారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా రూ. 80 కోట్ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ,పెద్ద సంఖ్యలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చౌటకుంట అక్కమ్మ దేవతల పరసలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె

- అక్కదేవతల కరుణాకటాక్షాల వల్ల చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు వర్ధిల్లి రాష్ట్రాలకు సుపరిపాలన అందించాలి





**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, జూలై 14:–**
శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి రూరల్ మండలం పెడబల్లి పంచాయతీలోని సుబ్బరాయుని పల్లిలో వెలసిన అక్కమ్మ దేవతల జాతర మహోత్సవంలో పాల్గొని అక్కదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి పల్లె.అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ ప్రత్యేక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పదో రోజు తరువాత అక్కదేవతల జాతరను పెడబల్లి పంచాయతీలోని గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తారు.ఈ జాతరలో అక్కదేవతలకు వివిధ పరిమళాలు విరజల్లె ద్రవాలతో 50 రకాల పూలు పత్తర్లతో అక్కదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అమ్మవార్ల జాతరలో ఎద్దుల పందాలు ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తాయని ఈ అక్కదేవతల జాతరకు పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కాకుండా పక్క రాష్ట్రమైన కర్ణాటక నుంచి కూడా భారీగా భక్తులు తరలి వచ్చి అమ్మవార్ల ఆశీస్సులు పొందుతారని, అమ్మవార్ల కరుణాకటాక్షాలతో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని విజనరీ లీడర్ భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత అయినటువంటి చంద్రబాబునాయుడు కి అమ్మవార్ల కరుణాకటాక్షాలు సంపూర్ణంగా ఉండాలని. ఇలాంటి జాతరలో పూజా మహోత్సవాలు నిర్వహించడం వల్ల నేటి తరానికి పురాతన సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయడమే కాకుండా వారిని ధర్మ మార్గంలో నడిపించడానికి మార్గదర్శకాలు అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తో పాటు శ్రీరామ్ నాయక్,బొమ్మయ్య, పెడబల్లి సహకార సంఘం ప్రెసిడెంట్ విజయ్ కుమార్, సత్య సాయి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్లు జిల్లా నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 286వ బూత్ లో జరిగిన “సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికి టీడీపీ” కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, జూలై 14**
తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాచర్ల గౌరవ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని 286వ బూత్ లో “సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి టిడిపి” కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షులు తండా మస్తాన్ జానీ, బూత్ ఇంచార్జ్ కాటంరెడ్డి నాగలక్ష్మి , మైనార్టీ నాయకులు జానీ బాషా,యూనిట్ ఇంచార్జ్ మీరావలి ,బూత్ ఇన్చార్జులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు కన్నుమూత



**జనసముద్రంన్యూస్, జూలై 14, హైదరాబాద్**
టాలీవుడ్ సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు (83) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యం, వృద్ధాప్య సమస్యలతో బాధ పడుతున్న కోట ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు తుదిశ్వాస విడిచారు. కోటా శ్రీనివాసరావు దాదాపు 750కు పైగా సినిమాల్లో నటించారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు.

# డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా 100% ఇళ్లకు తిరిగి పూర్తి చేసినందుకు నాగరాజు, సుధాకర్ లను సన్మానించిన మంత్రి మండిపల్లి

**రాయచోటి జన సముద్రం న్యూస్ జూలై 14–**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా చెన్నముక్కపల్లి లో నాగరాజు, సుధాకర్ లు 100% ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి పనుల గురించి తెలిపినందుకు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ... తన క్యాంప్ కార్యాలయంలో వారిద్దరిని పుష్పగుచ్ఛం ఇచ్చి దుశాలవాళ్ళతో ఘనంగా సత్కరించారు...



# అమ్మవారికి ఆషాడసారె సమర్పణ



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, జులై:13**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శివాలయంలో వేంచేసియున్న పార్వతి అమ్మవారికి కొవ్వూరి ప్రసాద్ రెడ్డి సీతామహాలక్ష్మి దంపతుల సంకల్పం మేరకు బిక్కవోలు వెంకటరమణ ఆచార్యులు శిష్యబృందం మరియు గ్రామ పెద్దలు,భక్తుల సహకారంతో ఆడపడుచులచే ఆషాడ సారె సమర్పించారు. ముందుగా ఉదయం 9 గంటలకు శివాలయం వద్ద నుండి మొదలై విష్ణాలయం వద్దకు చేరుకుని అక్కడ ఆడపడుచులందరూ పసుపు కుంకుమ పళ్ళు పువ్వులు స్వీట్స్ సారీ కు సంబంధించిన అన్ని రకాలు పల్లెలలో సర్దుకుని రథంపై అమ్మవారు ఆసిన్నులై గ్రామోత్సవంగా భక్తి సంకీర్తనలు, గోవింద నామాలు భజనలతో గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ శివాలయం వద్దకు చేరుకుని అమ్మవారికి సారె సమర్పించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# సుండుపల్లె: ఆటో బోల్తా.. ఇద్దరికీ తీవ్ర గాయాలు

**సుండుపల్లి జనసముద్రం న్యూస్ జూలై 14**
ఆటో బోల్తా పడిన సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. సుండు పల్లి మండల పరిధిలోని బోడెప్పగారిపల్లికి చెందిన మల్లయ్య నాయుడు, శిరీష ఆటోలో వారి స్వగ్రామం నుంచి సుండుపల్లెకు బయలుదేరారు. మార్గమధ్యంలో వానరాచపల్లి బిడికి సమీపంలో ఆటో బోల్తా పడడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు చేరాలి... మంత్రి మండిపల్లి...

**చిన్నమండెం జన సముద్రం న్యూస్ జూలై 14**
ఆదివారం రోజు ఉదయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు..



# ఘనంగా జరిగిన కార్ద్స్ సంస్థ అధినేత రెవ.డా.పుల్లగూర రంజన్ బాబు జయంతి వేడుకలు

**జనసముద్రంన్యూస్, జూలై 14**
కార్డ్స్ సంస్థ అధినేత రెవరెండ్ డాక్టర్ రంజన్ బాబు 78వ జయంతి వేడుకలను సోమవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం ముటుకూరు గ్రామంలో దళిత వాడలో బాలబాట దుర్గి మండల ఏసిఓ కుక్కమూడి ప్రమీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలలో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి ,శక్తి ,ఒక సమూహం డాక్టర్ పుల్లగూర రంజన్ బాబు అని, గుంటూరు జిల్లా కేంద్రంగా పల్నాడు ప్రాంతంలో విద్యాభివృద్ధికి సంక్షేమానికి ఆయన ఎంతో కృషి చేశాడని, ఆయన దళితుల రాజ్యాధికారం కోసం నిరంతరం శ్రమించిన శ్రామికుడు అన్ని రంగాలలో దళితులు ఎదగాలని కృషిచేసిన సామాజిక శాస్త్రవేత్త బాలల కోసం దేశమంతట బాలబాటలు ఏర్పరచిన దార్శనికుడు డాక్టర్ రంజన్ బాబు అని బాలబాటల ద్వారా



ఆయన అందించిన సేవలను కొనియాడారు. వెస్ట్ గుంటూరు సినడు ఎక్స్ యాక్టింగ్ బిషప్ మరియు ముటుకూరు ఆంధ్ర యువాంజలికల్ క్రీస్తు లూథరన్ దేవాలయం చర్చి పాస్టర్ రెవరెండ్ కటికల యేసుదానం మాట్లాడుతూ రంజాన్ బాబు జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని గుంటూరు కేంద్రంగా పల్నాడు ప్రాంతంలో కార్డ్స్ సంస్థ ద్వారా ఆయన అందించిన సేవలు ఎనలేనివని, స్కూల్స్,కళాశాలలు నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేసి దళిత పేద విద్యార్థుల విద్యా చైతన్యానికి బాటలు వేసిన మహా మనిషి రంజాన్ బాబు అని సుదీర్ఘంగా 40 సంవత్సరాల పైగా తెలుగు రాష్ట్రాల్లో బాలబాటలు ద్వారా చిన్నారులను గురుకుల, కస్తూర్బా, నవోదయ పాఠశాలలో



చేర్పించుటలో సేవలందించుటలో సఫలీకృతులయ్యారన్నారు. కార్యక్రమంలో మొదటగా రంజాన్ బాబు జయంతి సందర్భంగా ప్రార్థనలు చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి బర్త్ డే కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గి మండల బాలబాట ఏ సి ఓ కుక్కమూడీ ప్రమీల డిఓ లతో, చిన్నారులతో కలిసి బాలబాట గేయాలు ఆలపించి, బాలబాట ప్రతిజ్ఞ ,నినాదం చేయించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న డివోలకు, చిన్నారులకు రఘు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మరియమ్మ, బాలబాట డివోలు, సండే స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# గాలివీటి వారి విందులో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రామాపురం జనసముద్రం జూలై 14**
రామాపురం మండలం, చిట్లూరు పంచాయతీ, చెరువు ముందరపల్లె లో గల టిడిపి నాయకులు గాలివీటి రాజారెడ్డి కుమారులు ఇచ్చిన విందులో రాష్ట్ర రవాణా ,యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు పెద్ద ఎత్తున విందు ఏర్పాటు చేశారు. ఆదివారం తమ అభిమాన నాయకులు ఇచ్చిన విందులో పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారికి కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....





# రాములోరి సన్నిధిలో ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్

- **ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు**



**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, జులై 14:**
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని కృష్ణాజిల్లా ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ ఆదివారం దర్శించుకున్నారు టిడిపి శ్రేణులు ఆయనకు గజమాలతో ఘన స్వాగతం పలికారు అనంతరం రామాలయం చేరుకున్న ఎమ్మెల్సీ కి టిడిపి ఆలయ మర్యాదలతో టీడీపీ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు అనంతరం ఆలయ శిల్ప సంపదను ఎమ్మెల్సీ పరిశీలించారు ఎమ్మెల్సీ ఘన స్వాగతం పలికిన వారిలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గజ్జల నరసింహారెడ్డి బొబ్బిలి రాయుడు ఒంటిమిట్ట ఎంపీపీ ప్రతినిధి నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి టిడిపి నాయకులు ఎస్వీ రమణ రఘురాం రెడ్డి దత్తాత్రేయులు వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర కేబినెట్ 42% బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వ్ చేస్తు ఉతర్వులు జారి చేయడం గొప్ప విషయం

- **జనాభా నిష్పతి ప్రకారం చట్టసభలో మరియు విద్యా,ఉద్యోగం,రాజకీయాలలో సాధించినపుడే అసలు న్యాయం జరుగుతుంది - యం.అరుణ్ కుమార్**
- **నేను అంకుషాపూర్ గ్రామానికీ సర్పంచ్ కాగలగినాను అంటే అదీ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యంగా వల్లే**
- **డా.బాబాసాహెబ్ అంబేద్కర్ కి ప్రతి రోజు నిత్యపూలమాల వేసిన తాకువే - బత్తుల రామలింగం గౌడ్ (మాజీ సర్పంచ్,అంకుషాపూర్ గ్రామం)**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.14) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**
ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 222వ వారం నిత్య పూలమాల



కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా బత్తుల రామలింగం గౌడ్ (మాజీ సర్పంచ్,అంకుషాపూర్ (గ్రామం) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామలింగం గౌడ్ మాట్లాడుతూ డా. బాబాసాహెబ్ అంబెద్కర్ లాంటి మహనీయుడిని ప్రతినిత్యం స్మరించుకోవడం చాలా గొప్ప నిర్ణయం. నేను అంకుషాపూర్ గ్రామానికీ సర్పంచ్ కాగలగినాను అంటే అదీ బాబాసాహెబ్ అంబెద్కర్ రాసిన రాజ్యంగా వల్లే అని తెలియజేసారు. ఇప్పటికి గ్రామాల్లో అగ్రవర్ణాల రాజ్యం నడుస్తోంది. బీసీ,ఎస్సీ,ఎస్టీలు ఒకటైతే బహుజన రాజ్యాధికారం మనదే. ఆయన పోరాట స్పూర్తిని,ఆయన ఆశయ సాధనని ముందుకు తీసుకువెళ్లాలి. అప్పుడే 85% ఉన్నా మనం పాలకులం అవుతారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కారు. భారత దేశంలో ఉన్న సబండ వర్గాలకి చెందిన వారు. డా. బాబాసాహెబ్ తప్ప భారత దేశానికి ఏ ఒకరు కూడా ఇలాంటి అద్భుతమైన రాజ్యాంగాని



రచించలేకపోయేవారు. ప్రపంచ మేధావి అయినా డా. బాబాసాహెబ్ అంబెద్కర్ 18 డిగ్రీలు చదివి,ప్రపంచంలో ఉన్న 60 దేశాల రాజ్యాంగాలు చదివి మన భారతదేశా పరిస్థితులకు అనుగుణంగా భారత రాజ్యాంగాని లింకించడం వల్లనే ఈరోజు భారత దేశం శాశ్యశాలమంగా ఉంది అని తెలియజేసారు. ప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం,భారత రాజ్యాంగ స్పూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలియజేసారు. ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం. అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల దాస్ (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ), కట్కూరి నర్సింగ్ రావు (అధ్యక్షుడు, గంగపుత్ర సంఘం,ఘట్‌కేసర్),కె సత్యం,మీసాల రాజేష్ కుమార్,బాలనగరం సురేష్ గౌడ్, జి సుధాకర్,సి మశీపాలా అశోక్, లలిత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన తెలుగుదేశం నాయకులు



**జనసముద్రంన్యూస్, జూలై 14**
మండల కేంద్రమైన కారంపూడి లో తెలుగుదేశం కార్యకర్త కుంచవరపు ఈశ్వరమ్మ అనారోగ్యంతో ఆదివారంనాడు మృతి చెందిన విషయం తెలుసుకున్న,తెలుగుదేశం నాయకులు ఈశ్వరమ్మ మృత దేహాన్ని సందర్శించి, స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మట్టి ఖర్చులు నిమిత్తం 10 వేల రూపాయలను ఆర్థిక సాయంగా ఆమె కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీరి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భన కార్యక్రమంలో కారంపూడి పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ , చప్పిడి రాము, మస్తాన్ జానీ, బొల్నేడి కోటేశ్వరరావు. బాలు నాయక్ ఇంకా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తూనికలు కొలతలు శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 14 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి .**
ద్వారకాతిరుమల గ్రామంలో చికెన్ షాపులపై తూనికలు కొలతలు శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు మూడు షాపులు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నట్లు గుర్తించి వాటిపై కేసు నమోదు చేశారు తూనికల కొలతల శాఖ అధికారి జీ .వి. ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన మరియు కొలతలతో సరుకులు అందించాల్సిన బాధ్యత వ్యాపారులపై ఉందని ఎవరైనా మోసం చేసినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు

# పోచమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.14) జనసముద్రం న్యూస్**
భువనగిరి పట్టణంలో కుమ్మరి వాడలో బోనాల పండుగ సందర్భంగా మాజీ కౌన్సిలర్ తాడూరి బిక్షపతి ఆధ్వర్యంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి స్వాగతం పలకడం జరిగింది. పైళ్ల శేఖర్ రెడ్డి కుమ్మర్ల పోచమ్మ తల్లి ఆలయానికి విచ్చేసి పోచమ్మ తల్లి ని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ అంతా మంచి జరగాలని,ఈ బోనాల పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరడం జరిగింది.



ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునందన్, నాయకులు తాడేం రాజశేఖర్, కాలరు లక్ష్మణ్, ర్యాకల శ్రీనివాస్,అశోక్, సుభాష్, సురేష్



యాదవ్, నితీష్, సూరజ్, యాస సంతోష్, ఇండ్ల శ్రీను, సైదులు, శివకుమార్, విక్రమ్, కుమ్మరి కుల సభ్యులు కిష్టయ్య, చంద్రయ్య, బాలసత్తయ్యసత్యనారాయణ, తడూరి అంజయ్య, బాలశంకర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 14 ద్వారక తిరుమల మండల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల మండలంలో తిమ్మాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు డోర్ టు డోర్ కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కర్ర పత్రాలను అందించి గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి నేరుగా మాట్లాడడం వారి అభిప్రాయాలు తెలుసుకోవడం కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తూ అన్ని వర్గాల వారిని సమన్యాయం చేస్తుందని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ వివరించారు ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, తిమ్మాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు ,బూత్ ఇంచార్జ్ ఏపూరి కిషోర్, గుండుగోలు గుంట గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బోట్లసాయి వంశీకృష్ణ తదితరులు నాయకులు పాల్గొన్నారు



# బునాది గాని కాలువ సాగు నీటిని విడుదల చేసిన బీబీనగర్ మండల కాంగ్రెస్ నాయకులు

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.14) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**
భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఇరిగేషన్ అధికారులతో కలిసి బునాది గాని కాలువ సాగు నీటిని విడుదల చేసిన బీబీనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా



నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బొమ్మగోని ప్రతిభ బసవయ్య గౌడ్, మక్త అనంతారం గ్రామ శాఖ అధ్యక్షులు జంగయ్య, వెంకటేష్, మహేందర్, ఎండి మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్టినరోజు వేడుకల లో ఎమ్మెల్యే.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 14 ద్వారకతిరుమల మండల ప్రతినిధి .**
పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ జన్మదినోత్సవం సందర్భంగా ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ బద్రి తదితరులు నాయకులు ఈ భారీగా కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదలకు ఇండ్లు

- మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్
- బోడుప్పల్ కార్పోరేషన్లోని 24,25 డివిజన్ లలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలన



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.14)
జనసముద్రం న్యూస్ బోడుప్పల్:-
సొంతిల్లు ఉండాలన్న ప్రతి పేదోడి కలను ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు.ఆదివారం రోజున బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24,25 డివిజన్లో వజ్రేష్ యాదవ్ బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్ పోగుల నర్సింహ్మారెడ్డి,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కార్పొరేటర్లతో కలిసి పరిశీలించారు. త్వరగా ఇల్లు నిర్మిస్తే ప్రభుత్వం నుంచి చెక్కులను పంపిణీ చేయిస్తానని హామీ ఇచ్చారు.డివిజన్ లో నెలకొన్న సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ చేయడం వల్ల ప్రతి పేదవాడికి కడుపు నిండా తిండి అందుతోందని తెలిపారు.వానాకాలం సీజన్లో పంట పెట్టుబడి కోసం రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో ఇల్లు లేని వారు ఉండకూడదనే లక్ష్యంతో ప్రతిఒక్కరికీ ఇల్లు ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తమ ప్రభుత్వ అభివృద్ధి చేస్తున్నదని చెప్పారు.ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యం ఇచ్చి,వారిని కోటీశ్వరులుగా చేయాలని సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు రాపోలు రాములు, బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా,మాజీ కార్పొరేటర్లు, బొమ్మక్ కళ్యాణ్ కుమార్,జక్కుల పద్మా రాములు,గుర్రాల రామా వెంకటేష్ యాదవ్,రసాలు వెంకటేష్ యాదవ్, లింగపల్లి వెంకటేష్ గౌడ్,దానగళ్ళ యాదగిరి, తూర్పాటి యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చర్లిక్ టెక్నాలజీ కంప్యూటర్ సెంటర్ ప్రారంభోత్సవం





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.12)
జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మున్సిపాలిటీ లో"చర్విక్ టెక్నాలజీ " కంప్యూటర్ సెంటర్ ను ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్,సహకార బ్యాంక్ చైర్మన్ రాం రెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ చర్విక్ అంటే "తెలివైన వాడు" లేదా "మేధావి" అని అర్థం.ఇది సంస్కృత మూలం నుండి వచ్చిన పేరు,ధా బంప్ వెబ్సైట్ ప్రకారం,ఈ పేరు తెలివితేటలు మరియు నైపుణ్యాన్ని సూచిస్తుందని కావున కంప్యూటర్ శిక్షణలో ప్రతి ఒక్కరు తమ తమ యొక్క నైపుణ్యం తో జీవితంలో ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోచారం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,ఘణపురం మాజీ సర్పంచ్లు వేముల మమత గౌడ్,నానావత్ రూప్ సింగ్ నాయక్,బద్దం గోపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచెందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,మాజీ బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, కావడి మాధవ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,నాయకులు శంకర్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం ఎస్టి అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్,జిల్లా ఎన్ఎస్యుఐ కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు బర్ల అనిత,ఘట్కేసర్ మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పైళ్ల లత రెడ్డి,సీనియర్ నాయకులు బత్తుల రాజు గౌడ్,సల్మాన్ రాజు,ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ బిసి సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ

- ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.12)
జనసముద్రం న్యూస్
భువనగిరి పట్టణంలోని భువనగిరి డివిజన్ ఆఫీస్ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడెపాక కుమార స్వామి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్ హాజరై విగ్రహ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఐలయ్య మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని,వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.బీసీ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు బ్రహ్మేంద్ర,యాదాద్రి జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ ఆర్ సుధీర్ కుమార్,భువనగిరి డివిజనల్ ఇంజనీర్ సంఘం వెంకటేశ్వర్లు,యాదాద్రి జిల్లా విద్యుత్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మురళి,కార్యదర్శి పొట్ట బత్తుల శ్రీనివాస్ ,భువనగిరి డివిజన్ అధ్యక్షులు ధరణికోట నరేష్ మరియు ప్రధాన కార్యదర్శి రాకల బాల నరసింహ,కార్యనిర్వక అధ్యక్షులు సిద్ధి లింగం, భానూరి నరసింహ,రేసు శ్రీనివాస్ బత్తిని కిరణ్, కందుల జంగయ్య, కూరాకుల అంజయ్య, పుల్కరం శేఖర్, బీదన శ్రీకాంత్, బోదాసు ఈదయ్య మరియు కూర విశ్వనాధ్, కోలా కమలాకర్, మార్గం సురేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# అపరిశుభ్రతతో గ్రామస్తులకు తీవ్ర ఇబ్బంది




జన సముద్రం న్యూస్ జూలై 13
సంగారెడ్డి హత్నూర మండలం.
సంగారెడ్డి డిస్టిక్ ఇంచార్జ్ క్రైమ్ రిపోర్టర్
ఖాజ పాషా
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో అపరిశుభ్రత సమస్య గ్రామానికి సమీపంలో ఉన్న దేవులపల్లి దగ్గర సుగుణ కంపెనీ నుంచి వస్తున్న దుర్వాసన వల్ల గ్రామస్తులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు గ్రామస్తులు అనేక సార్లు కంపెనీ యజమాన్యం ని మరియు అధికారులను కలిసి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు దుర్వాసన కారణంగా పొల్యూషన్ బయటికి వచ్చి చిన్న పిల్లలు సహా ప్రతి ఒక్కరు తీవ్ర ఇబ్బంది పడడం జబ్బుల పాలవ్వడం జరుగుతుంది ఇప్పుడు వచ్చేది వర్షాకాలం కారణంగా ఈ అపరిశుభ్రత వల్ల గ్రామస్తులు ఇంకా ఎక్కువ రోగాల బారిన పడటం అవుతుందని కంపెనీ యజమాన్యానికి అధికారులకి ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా తక్షణమే చర్యలు తీసుకొవాలని అధికారులకు కంపెనీ యజమాన్యానికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోడం లేదని ఎన్నిసార్లు చెప్పినా ఫోన్ చేసినా ఏమాత్రం సమాధానం ఇవ్వడం లేదు అధికారులకు డ్యూటీ నుంచి తొలగించాలని కోరుతున్నాను గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ

# యాక్సిడెంట్ కు గురైన బాధితులను దగ్గరుండి మరి ఆసుపత్రికి పంపించిన ఎమ్మెల్యే .



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 14
ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.
ద్వారకాతిరుమల మండలం లక్ష్మీ నగర్ వద్ద ఆటోని ఢీకొన్న కారు ఆటో తిరగబడి ఆటో డ్రైవర్కి తీవ్ర గాయాలు అయ్యాయి ఆ సమయంలో అటుగా వెళుతున్న వెళ్తున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వెంటనే బాధితులను పరామర్శించి 108 వాహనంలో దగ్గరుండి ఆసుపత్రికి పంపించిన ఎమ్మెల్యే డాక్టర్లకు ఫోన్ చేసి క్షతగాత్రులకు కు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు ఎమ్మెల్యే చొరవతో సకాలంలో ఆసుపత్రికి చేరి వైద్యం పొందుతున్న బాధితులు.

# పోచమ్మ తల్లిని దర్శించుకున్న తంగళ్ళపల్లి రవికుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.14) జనసముద్రం న్యూస్
భువనగిరి పట్టణంలో కుమ్మరి వాడలో బోనాల పండుగ సందర్భంగా మాజీ ప్రణాళిక బోర్డు మెంబర్,టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్.కుమ్మర్ల పోచమ్మ తల్లిని దర్శించుకుని పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన నూతన కమిటీ నియామక పత్రాలు అందజేయుట



జనసముద్రం న్యూస్ జులై 14 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవికుమార్
ఈరోజు హుజూర్నగర్ మండల కేంద్రంలో సేవాలాల్ సేన ఉత్తర్వులు జారీ.. ముఖ్యఅతిథిగా హాజరైన సేవాలాల్ సేన రైతు సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్... ఈరోజు హుజూర్నగర్ నియోజకవర్గం లో వర్తక సంఘం భవనం నందు సేవాలాల్ సేన కమిటీలను నియమించడం జరిగింది.. ఇట్టి సమావేశం సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానుతు నాగేశ్వరావు నాయక్ అధ్యక్షతన జరిగింది... ఈ సమావేశంలో బానుతు వెంకట్రామ మాట్లాడుతు గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు... ఈ సమావేశంలో చింతపాలెం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన భూక్య బాలమ్మ గారిని సేవాలాల్ సేన జిల్లా మహిళవర్కింగ్ కమిటీగా ప్రెసిడెంట్ గానియమించడం జరిగింది... సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కే నరేష్, నాయక్, తులస నాయక్, రామచంద్రనాయక్, విజయ, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు

# మా నాయకుడను 786రఫిని విమర్శించే అర్హత మీకు లేదు..!

- రఫీ అంటే ఒక ప్రజాసేవకుడు అని అర్థం..
- రఫీ అప్పులు చేసి వైసీపీ పార్టీ కోసం ఖర్చు పెట్టారు..
- 10ఏళ్ళు అరాచక పాలన చేసింది వైసీపీ పార్టీ కాదా..
- రఫీ పై అనుచిత వాక్యాలు చేసే అర్హత వైసిపి పార్టీకి లేదు..
- షేక్ రఫీపై విమర్శలను ఖండించిన టీడీపీ నేతలు..
- టిడిపి లీగల్ అడ్వైజర్ పసల చంగయ్య.. షరీఫ్..







సింహపురి టుడే
(నాయుడుపేట) జులై 13.
గత రెండు ఎన్నికల్లో వైసీపీ గెలుపు లక్ష్యంగా పెట్టుకున్న రఫీ తన సొంత నిధులతో ఖర్చు చేసి పార్టీ కోసం కష్టపడిన ఏకైక వ్యక్తి రఫీ అని టిడిపి లీగల్ అడ్వైజర్ పసల చెంగయ్య అన్నారు..తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్,తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు షేక్ రఫీని విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు పసల చెంగయ్య,షరీఫ్,మహమ్మద్ ఆదివారం పేర్కొన్నారు.నాయుడుపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ రఫీపై నిన్న వైసీపీ కౌన్సిలర్లు చేసిన విమర్శలను తెలుగుదేశం పార్టీ నాయకులు చెంగయ్య,షరీఫ్, మహమ్మద్ వారిపై తీవ్రంగా ఖండించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు పర్యాయలు వైసీపీ గెలుపు కోసం మున్సిపల్ వైస్ చైర్మన్ 786 షేక్.రఫీ తన సొంత నిధులు ఖర్చు పెట్టి 2019లో వైసిపి పార్టీ నాయకులు 5 మంది కౌన్సిలర్లను గెలిపించిన ఏకైక వ్యక్తి రఫీ అని కొనియాడారు..పార్టీ కోసం కష్టపడే వ్యక్తి రఫీని వైకాపా నాయకుల విమర్శించడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.. వైకాపా పార్టీ కోసం అనుక్షణం కష్టపడుతూ ఎలాంటి లాభాక్షణ లేకుండా నిలిచిన ఏకైక వ్యక్తి అన్నారు..అలాంటి వ్యక్తిని విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. నీతి నిజాయితీగా మారి పేరు అయినటువంటి షేక్ 786రఫీని విమర్శించడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ అడ్వైజర్ పసల చె%శీ%గయ్య,జిల్లా కార్యదర్శి మొండెం బాబు,సయ్యద్ షరీఫ్,మాజీ వార్డ్ మెంబర్ నక్కిన బోయిన నాగరాజు,బీసీ సెల్ అధ్యక్షులు వెంకటాద్రి,సయ్యద్ మహమ్మద్,శేషగిరి,గోవిందు, మోహన్ మైలాపురి,పాండు రవి నాయుడు,పెద్దగారి సుబ్బు,అశోక్, వెంకటేశ్వర్లు అలియాస్ బంటి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు..